నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
సోమవారం 16 జూన్ 2025 పేజీలు 8











# ‘తల్లికి వందనం’ దేశంలోనే రికార్డు

**లక్కవరం, రామచంద్రపురం, శమంతాపూడి గ్రామాల్లో ఒకే ఇంట్లో నలుగురికి తల్లికి వందనం**

**దేశంలో ఏ పార్టీ చేయనంతగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**పేద కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పథకం**

**గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మఒడి అమలు**

**చంద్రబాబు, నారా లోకేష్, డాక్టర్ లక్ష్మికి వందనాలు తెలిపిన తల్లులు**

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ దేశంలోనే రికార్డు సృష్టించిందని దేశంలో ఏ పార్టీ చేయనంతగా సంక్షేమ పథకాలను ఏపిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. గత వైసిపి హయాంలో పిల్లలందరికీ అమ్మఒడి పథకం అందిస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి గెలిచిన తర్వాత జగన్ ఇచ్చిన మాటను విస్మరించారని పేర్కొన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంత మందికి ‘తల్లికి వందనం’ పథకం ద్వారా కూటమి ప్రభుత్వంలో తల్లుల అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దర్శి మండలంలోని రామచంద్రాపురంలో నగరిక నగేష్, లుధియా దంపతులకు నలుగురు పిల్లలున్నారని, తల్లికి వందనం డబ్బులు నలుగురు పిల్లలకు జమ అయ్యాయని తెలిపారు. శామంతపూడి గ్రామాల్లో మన్నే బాలయ్య, శ్రావణిలకు నలుగురు పిల్లలు ఉంటే నలుగురికి తల్లి ఖాతాలో జమ అయ్యాయని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. తాళ్లూరు మండలంలోని లక్కవరంలో ఎస్సీ కాలనీకి చెందిన తల్లికి తమన నలుగురు బిడ్డలకి డబ్బులు జమ అయ్యాయి. ముండ్లమూరు పోలవరం ఎస్సీ కాలనీలో ఒకే ఇంట్లో ముగ్గురికి తల్లికి వందనం డబ్బులు అందాయి. ఇదే విధంగా నియోజకవర్గ పరిధిలో వందల సంఖ్యలో ముగ్గురు నలుగురు ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం డబ్బులు అందుతున్నాయని టిడిపి నాయకులు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ పేద కుటుంబాలకు తల్లికి వందనం పథకం వెన్నుదన్నుగా నిలిచిందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నిరూపించారు. తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి నానా అవస్థలు పడాల్సి వచ్చేదని అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడేదని తల్లికి వందనం పథకం ఊరట కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తల్లులు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ కూటమి లక్ష్యం

**21న రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో యోగా ప్రదర్శన**

**పాకల బీచ్‌లో యోగాలో పాల్గొన్న మంత్రి స్వామి, కలెక్టర్, జెసి, ఎస్పీ**







సూర్యప్రతినిధి, ఒంగోలు

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ‘యోగాంధ్ర-2025’ మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సింగరాయకొండ మండలం, పాకల బీచ్‌లో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమాన్ని మంత్రి డాక్టర్ స్వామి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణలతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతిలో భాగమని, దీనిని మనందరం ఆచరించాలన్నారు. వన్ ఇయర్... వన్ హెల్త్ పేరుతో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతాల్లో యోగా నిర్వహించాలని నిర్దేశించగా ఇప్పటికే గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద, త్రిపురాంతకం దేవస్థానం వద్ద, కొత్త పట్నం బీచ్ వద్ద యోగా కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందని, ఈ రోజు పాకల బీచ్‌లో యోగా జరుపుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి మోదీ పాల్గొంటున్నారన్నారు. 21న రాష్ట్రంలోని లక్ష ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. దీంతో పాటు 25 వేల మంది పిల్లలు 125 సూర్య నమస్కారాలు చేయబోతున్నారని మంత్రి వివరించారు. ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ యోగ సాధన చేస్తూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రతి రోజు మిగతా 3లో

# చెవిరెడ్డి పతనం ప్రారంభమైంది

**పోలీసులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోం: మంత్రి స్వామి**



సూర్యప్రతినిధి, ఒంగోలు

పోలీసులపై దాడులు చేస్తే ఎలాంటి రాజ్యాంగం సహించదని, అలాంటి వాళ్లకు ప్రజల్లో స్థానం ఉండదంటూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై మంత్రి స్వామి నిప్పులు చెరిగారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చెవిరెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలా తమ ప్రభుత్వం నియంత పాలన చేయడం లేదన్నారు. అందుకే వైసీపీ అల్లరి మూకలు రోడ్లపై ఫ్రీగా తిరుగుతున్నారని దుయ్యబట్టారు. కానీ పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి, మహిళలపై దాడులకు పాల్పడిన ఘటనను ప్రజలు మరచిపోరని మండిపడ్డారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేసిన వ్యక్తి అని ఆరోపించారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు చెవిరెడ్డి ప్రధాన కారకుడని, చంద్రగిరిలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. అందుకే అక్కడి నుంచి పారిపోయి ప్రకాశం జిల్లాకు వచ్చాడని, ఇక్కడ కూడా ప్రజలు చైతన్యంతో ఉన్నారని చెప్పారు. త్వరలోనే రాజకీయంగా మాయమవుతాడని హెచ్చరించారు. జగన్‌రెడ్డి పొదిలి పర్యటన సందర్భంగా వైసిపి అల్లరి మూకలు మహిళలపై దాడిచేసి, పోలీసులకు గాయాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. చెవిరెడ్డి చరిత్రను ప్రజలు విస్మరించలేదని, పోలీస్ స్టేషన్‌పై దాడి చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి కాదని తెలిపారు. టిడిపి ప్రభుత్వం చట్టాన్ని గౌరవిస్తోందని, నిబంధనలు అతిక్రమిస్తే మాత్రం ఉపేక్షించేది లేదంటూ హెచ్చరించారు.

# పేదింటి బిడ్డల విద్యాభివృద్ధే సీఎం చంద్రబాబు ఆశయం

**గురుకులాల్లో జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు మూడు నుంచి పదికి పెంపు**

**నీట్‌లో ర్యాంకులు సాధించిన గురుకుల విద్యార్థులకు అభినందనలు**

**మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**

3 లో...

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## తల్లికి వందనం, సన్న బియ్యం భోజనంపై హర్షం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం హామీల్లో భాగంగా 1 నుండి ఇంటర్ వరకు చదివే పిల్లలకు ప్రతి తల్లి అకౌంట్లో ప్రతి విద్యార్థికి 15000 వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ఒక తల్లికి ఎంత మంది బిడ్డలు ఉన్నప్పటికీ ప్రతి విద్యార్థి యొక్క తల్లి అకౌంట్లు 13 వేల రూపాయలు నగదుగాను మరియు 2వేల రూపాయలు పాఠశాల మెయింటినెన్స్ కింద జమ చేయడం పట్ల తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం హర్షం వ్యక్తం చేసింది. పిల్లలకు పోషకాహార నిమిత్తం సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం ప్రాంతాల వారీగా భోజనం మెనూ అందించడం దేశంలో మన రాష్ట్రం లోనే అమలు చేయడం వలన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, విద్యా మంత్రి లోకేష్‌లకు ధన్యవాదములు తెలిపారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రెహమాన్, మండ్ల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## వృద్ధుల ఆశ్రమంలో బియ్యం, వంట నూనె వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో సింగరకొండ శ్రీరామ వృద్ధాశ్రమానికి బియ్యం, వంట నూనె వితరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. డాక్టర్ సోమేపల్లి కావ్య (యు ఎస్ ఏ) పుట్టినరోజు సందర్భంగా తల్లితండ్రులు సోమేపల్లి హనుమంతరావు, అనంతలక్ష్మి సౌజన్యముతో సింగరకొండలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమానికి 5 టిక్కీల బియ్యం, ఒక టిన్ వంట నూనె వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అద్దంకి లేవిప్రసాద్, రావూరి రంగయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు, అళహరి హరిప్రసాద్, సోమేపల్లి హనుమంతరావు, అనంత లక్ష్మి, శేషారెడ్డి, లక్ష్మారెడ్డి, ఆశ్రమం లోని వృద్ధులు పాల్గొన్నారు. అందరూ కావ్య కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం తమ కుమార్తె పుట్టినరోజు నాడు వృద్ధాశ్రమానికి బియ్యం, వంట నూనె వితరణ చేసిన, హనుమంతరావు దంపతులను రోటరీ సభ్యులు, ఆశ్రమ ఛైర్మన్ రంగయ్య ఘనంగా సత్కరించారు.ల

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-1994 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం నాడు సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. తమ గురువులు అయిన జె.కృష్ణ మూర్తి, యన్‌సి కృష్ణ రెడ్డి, అన్విలాషిణి, పిన్నిక శ్రీహరి, పోలేబోయిన ముసలయ్య ఉపాధ్యాయులను పూలమాలతో శాలువాతో సత్కరించారు. అనంతరం పాత జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు యం.సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపి నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్‌గా గోన ప్రతాప్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటి పల్లి గ్రామానికి చెందిన గోన ప్రతాప్ కుమార్‌ని రాష్ట్ర తెలుగుదేశం కార్యాలయం వారు 2025-26 సంవత్సరం గాను స్థానిక సంస్థలు ఎన్నికల అబ్జర్వ్‌గా కొండేపి నియోజకవర్గ సింగరాయ కొండ మండలానికి నియమించినట్టు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ గోన ప్రతాప్ వెలిగండ్ల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు పార్టీ ప్రధాన కార్యదర్శి పార్టీ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. 1983 నుంచి వీరి కుటుంబం తెలుగుదేశం పార్టీకి ఎంతో నిబంధనలో క్రమశిక్షణతో పార్టీకి ఎంతో కృషి చేశారని మంచి కార్యకర్తగా గుర్తింపు ఉందని తెలుగుదేశం పార్టీ కేంద్ర గుర్తించి ప్రతాప్ కుమార్‌కు అబ్జర్గా ఇవ్వటం పట్ల మండల తెలుగుదేశం నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# ప్రధానమంత్రి మోడీ పాలనలో దేశంలో అభివృద్ధి



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన 11 సంవత్సరాల పరిపాలనలో దేశంలో ముమ్మర అభివృద్ధి - సంక్షేమం ముందంజలో ఉన్నట్టు జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం సంతనూతలపాడులోని మద్దులూరు రోడ్డు నందు గల లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు మండల బిజెపి అధ్యక్షులు బాలినేని కళ్యాణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. సంతనూతలపాడు మండల పర్యటనలో భాగంగా జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసరావు బిజెపి నేతలను కలిసి అనంతరం మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధనకు ప్రధాని నరేంద్ర మోడీ ఎంతగానో కృషి చేశారని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మేకిన్ ఇండియా నినాదంతో భారత దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశంలో జరుగు తున్న అభివృద్ధి సంక్షేమంపై వాడ వాడలా బిజెపి నేతలు ప్రజలను చైతన్యం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షు లు శ్రీనివాసరావు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి నాయకులు గూండా శ్రీనివాసరావు, పొగాకు బోర్డు మాజీ డైరెక్టర్ పోద వరప్రసాద రావు, నాగులుప్పలపాడు మండల బిజెపి అధ్యక్షురాలు పొద అపర్ణ, సం తనూతలపాడు మండల బిజెపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కళ్యాణ్ రెడ్డి, దేసు రాంబాబు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎం.అమర సింహం, జిల్లా బిజెపి నాయకులు బాలినేని చెంచి రెడ్డి, మందాడి సుబ్బా రావు, బత్తుల ఆనంద్ కుమార్‌లు, మండల బిజెపి నాయకులు దుంపా కోటిరెడ్డి, తెల్ల మేకల శ్రీనివాసరావు, మిడసల మహేంద్ర, ఆర్.శేషయ్య, జి.సుభాష్ రెడ్డి, వై.శ్రీనివాసరావు, వై.వీరశేఖర్ రెడ్డి, సత్య నాయుడు, దివి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించడం మన సంస్కృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం సందర్భంగా ఆదివారం కనిగిరి పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, కనిగిరి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీ ఛైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వృద్ధులను వారి వృద్ధాప్యంలో వారి పట్ల వివక్షత చూపుతూ కఠినంగా ప్రవర్తిస్తూ ఉంటారు. వీటి నివారణ కొరకు వృద్ధులపట్ల కరుణ, ప్రేమ, బాధ్యతతో వ్యవహరిస్తూ వారికి సమాజంలో తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు.వృద్ధులను గౌరవిం చడం- మన సంస్కృతి ప్రతిబింబమని అన్నారు. వయోవృద్ధులపై జరిగే ఏ విధమైన శారీరక, మానసిక, ఆర్థిక, భావోద్వేగ దుర్వినియోగం, నిర్లక్ష్యం ఇవన్నీ దుర్వినియోగం కిందకే వస్తా యని అన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్య క్షులు సయ్యద్ షాహిద్ మాట్లాడుతూ వృద్ధులను అగౌరవించకుండా, ప్రేమతో ఆదరించాలని కుటుంబంలో వారి విలువ గుర్తించాలని అన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) వృద్ధులకు లీగల్ సర్వీసెస్ పథకం-2016ను ఏర్పాటు చేసిందని లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 కింద అర్హులైన వృద్ధుల కు ఈ పథకం ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుతుందని అన్నారు. తల్లిదం డ్రులు, వయో వృద్ధుల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007, సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ 14567, న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ 15100పై అవ గాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రభు త్వ విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షు లు పెద్ది రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, వివిధ అసోసి యేషన్ సభ్యులు, వృద్ధులు, యువత, న్యాయ సేవాదికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలవలను బాగు చేసి సాగునీరందించాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: కొమ్మూరు కెనాల్ నుండి బోయిన వారిపాలెం స్టువర్టుపురం కెనాల్ ఉన్న పంట కాలువలను చీరాల వైయస్సార్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ కాలువలో గుర్రపుటేక్క జమ్ము పూడికలు అధికంగా ఉండటంతో పంటలు వేసే సమయానికి సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా వంటకాలలో ఉన్న ఈ అడ్డుతో మీరు కదలలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కాలువ కింద తోటవారిపాలెం పంపింగ్ స్కీము, బోయినవారిపాలెం ఆరికట్టు, స్టువాటుపురం కెనాల్ ఈపురుపాలెం పరిధి వరకు సుమారుగా 20 వేల ఎకరాలు ఆయకట్టు ఉందన్నారు. తక్షణమే నీటిపారుదల శాఖ అధికారులు దృష్టి పెట్టి ఈ పూడికలను తొలగించి రైతులకు సాగునీరిందే విధంగా చర్యలు తీసుకోవాల్సిందని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ రైతు విభాగ మండల వైయస్సార్ ఉపాధ్యక్షులు చప్పిడి రామచంద్ర రావు, రైతులు పాల్గొన్నారు.

## 'ఒకే కుటుంబంలో నలుగురికి తల్లికి వందనం'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని తాండలో నివసిస్తున్న డి.బాల బర్దే. డి.లతాబాయ్‌కి నలుగురు పిల్లలు సోనీ సుప్రియ భాయ్, డి.యోగిత బాయ్, డి. నిత్యశ్రీ భాయ్, డి.బాల మారుతి నాయక్ వారి కుటుంబంలో నలుగురికి 52 వేల రూపాయలు తల్లివందనం కింద జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది అర్హులకు ఒక్కొక్కరికి రూ.13 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేస్తామని చెప్పిన మాట మేరకే నగదు జమ చేసింది. తల్లికి వం దనం పేరుతో రాష్ట్రంలో తల్లుల్లో ఆనందాన్ని నింపింది ఏపీ సర్కార్. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమ ంది అర్హులకు ఒక్కొక్కరికి రూ 13 వేలు చొప్పు న బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసింది. పేదరిక కుటుంబానికి ఒకేసారి తల్లికి వందనం పేరుతో ఒకే ఇంటిలో రూ.52వేలు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబుకి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు కుటుంబ సభ్యులు తెలిపారు.



## విద్యుత్ తీగ తెగిపడి దెబ్బతిన్న ఇల్లు

### - విద్యుత్ లైన్ మార్చడంపై అధికారుల నిర్లక్ష్యం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యుత్ తీగ తెగిపడి మంటలు చెలరేగి ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్న సంఘటన ఆదివారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో జరిగినది. వివరాలకు కోవిలంపాడు గ్రామం ముస్లింకాలనీలో 11కె.వి.విద్యుత్ వైర్లు కాలనీలోని ఇళ్ళమీద ఉండటంతో ఆదివారం షేక్ మస్తానమ్మ అనువారి ఇంటిమీద విద్యుత్ వైరు తెగిపడి మంటలు వ్యాపించడంతో చుట్టుప్రక్కల వాండ్లు వెంటనే స్థానిక విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయగా మంటలు పూర్తిగా వ్యాపించకుండా స్థానికులు మంటలను అదుపు చేయడంతో కొంతమేర ఇల్లు,కొన్నివస్తువులు కాలిపోగా అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పిపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.సంఘటన స్థలాన్ని పామూరు విద్యుత్ ఏడిఇ కృష్ణారెడ్డి పరిశీలించారు. విద్యుత్ తీగలకు సంబంధించి లైన్ మార్చాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా నిర్లక్ష్యం వహించడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నట్లు విద్యుత్ అధికారులు ఇప్పటికైనా ముస్లింకాలనీలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ లైన్లు మార్చాలని పలువురు కోరుతున్నారు.

## విలువలతో కూడిన విద్య అవసరం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పురపాలక పరిధిలోని శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులను సోమవారం గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందించేలా ఉండాలి. చదువుతోపాటు చక్కని క్రమశిక్షణను అలవర్చుకొని ముఖ్యంగా తల్లిదండ్రులు గురవుల పట్ల వినయ విధేయతలతో ఒదిగి ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్పవారుగా తయారవుతారు విద్యార్థిని విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని భావితరాల వారికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యన్. ప్రసన్న కుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య, తెలుగు ఉపాధ్యా యులు అలిశెట్టి బాల వెంకటేశ్వర్లు, యువ ప్రగతి పథం సంస్థ వ్యవస్థాపకులు ఎస్‌డి ఫరూఖ్ నిత్య సాయి పాల్గొన్నారు.

# దేవరకొండ రత్తమ్మ హత్యకేసులో 8.25లక్షల రిలీఫ్ మంజూరు

- చిన్న కూతురు దుర్గకు ప్రభుత్వ ఉద్యోగం
- పెద్ద కూతురు నాగమణికి ఎస్సీ ఎస్టి స్పెషల్ మంత్లీ పెన్షన్
- మూడేళ్ళ నీలం పోరాటం ఫలితం



ఒంగోలు, మేజర్‌న్యూస్: చీమకుర్తికి చెందిన దేవరకొండ రత్తమ్మ అను ఎస్టి ఎరుకుల కులానికి చెందిన మహిళ హత్య కేసులో మూడేళ్లు దళిత నేత నీలం నాగేంద్ర పోరాట ఫలితంగా బాధిత కుటుంబానికి 8.25 లక్షల రిలీఫ్ మంజూరు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయ మంజూరు చేసారు.

అలాగే చిన్న కుమార్తె పాలపర్తి దుర్గ కు ప్రభుత్వ ఉద్యోగం పెద్ద కుమార్తె పేరం నాగమణి కి ఎస్సీ ఎస్టి స్పెషల్ మంత్లీ పెన్షన్ దళిత నేత నీలం నాగేంద్ర రావు మంజూరు చేయించారు. చీమకుర్తి పట్టణంలో నివసించే దేవరకొండ రత్తమ్మ అను ఎస్టి ఎరుకుల కులానికి చెందిన మహిళా బిసి కులానికి చెందిన మరొక వ్యక్తి తో సహజీవనం చేసేది ఈ క్రమంలో 2022 సంవత్సరం ఫిబ్రవరి 14న దేవరకొండ రత్తమ్మ హత్య జరిగింది మొదట ఈ కేసు ను చీమకుర్తి పోలీస్ వారు సాధారణ హత్య కేసుగా నమోదు చేసారు. అంతట హతురాలి కుమార్తెలు తమకు న్యాయం చెయ్యాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు ని ఆశ్రయించారు. అంతట చీమకుర్తి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి అప్పటి ఒంగోలు డిఎస్పీ తో నీలం నాగేంద్ర రావు మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన వారు ఎవరైనా ఇతర కులానికి వారి వల్లన హత్య కు గురైతే ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తిస్తుందని డిఎస్పీకు వివరించారు. అంతట ఈ హత్య కేసును ఎస్సీ ఎస్టీ యాక్ట్‌గా మారుస్తూ కోర్ట్‌లో మెమో వేయించారు. ఎస్సీ ఎస్టీ కోర్ట్ లో విచారణ జరిగి ఈ కేసులో నిందితుడు ఐనా గజ్జల శీను అనే వ్యక్తికి యావజ్జివా శిక్ష గత సంవత్సరం విధించారు. దళిత నేత నీలం నాగేంద్ర రావు కలెక్టర్ తమిమ్ అ అన్సరియా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణను కలిసి ఎస్సీ ఎస్టీ అమెండ్మెంట్ యాక్ట్ మరియు ప్రస్తుత అమలు లో ఉన్న రిలీఫ్ చట్టాల ప్రకారం వివహిత కుమార్తెలు ఉద్యోగాలకి పెన్షన్స్ పొందటానికి అర్హులేనని సంబందించిన జివోలు చూపించారు. గతంలో కలెక్టరేట్ వారు చీరాల దేవరకొండ సుబ్బులు 2017లో జరిగిన హత్య కేసులో వారి కుమార్తెలకు ఇచ్చిన ఆర్డర్ కాపీ లను జాయింట్ కలెక్టర్ కు చూపించారు. అంతట పరస్తుత ఒంగోలు ఆర్డిఓ ప్రసన్నలక్ష్మి మరల విచారణ జరిపి రిపోర్ట్ పంపించారు. ఎట్టకేలకు ఎస్టీ ఎరుకల కులానికి చెందిన దేవరకొండ రత్తమ్మ హత్య కేసులో రిలీఫ్ 8.25 లక్షలు చిన్న కుమార్తె పాలపర్తి దుర్గ కు ప్రభుత్వ ఉద్యోగం పెద్ద కుమార్తె పేరం నాగమణి కి ఎస్సీ ఎస్టీ స్పెషల్ మంత్లీ పెన్షన్ మంజూరు అయ్యింది.

# సాధువు ముసుగులో వృద్ధురాలిపై దాడి

**మహిళ నుంచి బంగారు గొలుసు చోరీ - సంఘటనా స్థలంలో వేలిముద్రల సేకరణ - చీమకుర్తి సిఐ సుబ్బారావు**





చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒంటరిగా ఉన్న వృద్ధురాలను టార్గెట్ చేసి, ఆశీర్వదిస్తానని సాధువేషంలో వెళ్లి వృద్ధురాలిపై దాడి చేసి మెడ లోని బంగారు చైనును చోరి చేసిన సంఘటన ఆదివారం మధ్యాహ్నాం చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ సమీపంలో జరిగింది. సంఘటనా స్థలాన్ని చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు పరిశీలించారు. సిఐ ఎం. సుబ్బారావు తెలిపిన వివరాలు స్థానిక ప్రభుత్వా స్పిటల్ సమీపంలో గోలి పద్మజ(54) నివాసం ఉంటుందని. ఆదివారం మధ్యాహ్న సమయం లో పసుపు బట్టలతో సాధువు వేషములో వచ్చి ఆశీర్వదిస్తానంటూ లోపలికి వెళ్లి గోలి పద్మజపై దాడి చేసి, ప్రతిఘటించటముతో వృద్ధురాలుపై అక్కడే ఉన్న రోకలి బండతో దాడి చేశాడని, వెళ్లేటప్పుడు నిక్కరుతో బయటికి వెళ్లినట్లు తెలిపారు. తీవ్రంగా గాయాలైన వృద్ధురాలను చీమకుర్తిలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చగా, మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

**దొంగను పట్టుకొని తీరుతాం: సీ.ఐ**

సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంత రం ఒంగోలు నుంచి క్లూస్ టీమ్‌ను, పోలీస్ జాగిలాలను నేరస్థలానికి రప్పించడం జరిగిం దని. వేలిముద్రలు సేకరిస్తున్నామని. దర్యాప్తున కు నాలుగు బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని. త్వరలో దొంగను పట్టుకొని తీరుతామని సీఎం సుబ్బారావు తెలిపారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ కూటమి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో యోగా నిర్వహిస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది ఒక లక్ష ప్రదేశాల్లో యోగాలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగస్వాములు అయ్యేందుకు ఇంతవరకు జిల్లాలో 9.60 లక్షల మంది యోగాంధ్ర యాప్‌లో నమోదయ్యారన్నారు. ఇప్పటికే పర్యాటక ప్రదేశాలు గుండ్లకమ్మ ప్రాజెక్టు, త్రిపురాంతకం దేవస్థానం, కొత్తపట్నం బీచ్‌లో యోగా కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ యోగాను మన జీవితంలో భాగం చేయడంతో పాటు యోగా గొప్పతనాన్ని ప్రజలకు తెలియచేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్ జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. జెసి ఆర్.గోపాలక్రిష్ణ మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రకాశం జిల్లాలో 6,758 ప్రదేశాల్లో యోగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలు జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈనెల 20న స్వయం సహాయక సంఘాల సభ్యులతో పెద్దఎత్తున యోగా కార్యక్రమాన్ని జరుపుకోనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అలాగే 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. యోగా గురువు పతంజలి బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఈ యోగాసనాలు నిర్వహించడం జరిగింది. ఈ యోగాలో ఆర్‌డిఓ లక్ష్మీప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆయుష్ ఆర్‌డిడి పద్మజాతి, పశుసంవర్ధక శాఖ డిడి రవికుమార్, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, మెప్మా పిడి శ్రీహరి, డిపిఓ వెంకట నాయుడు, డిఎస్‌డివో రాజరాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డల విద్యాభివృద్ధే సీఎం చంద్రబాబు ఆశయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నీట్‌లో అర్హత సాధించిన డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందించారు. ఈ మేరకు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా 143 మంది గురుకులాల విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించారని, వీరిలో 32 మందికి ఎంబిబిఎస్ విద్యార్థులకు సీట్లు దక్కే అవకాశం ఉందని తెలిపారు. దేశ స్థాయి పరీక్షలో గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారని కొనియాడారు. పేదింటి బిడ్డలు డాక్టరు, ఇంజనీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ఆశయమని తెలియజేశారు. గురుకులాల్లో జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు మూడు నుంచి ఈ ఏడాది పదికి పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నాడు జగన్ నాన్నకు ఇంధనం పేరుతో నకిలీ మద్యంతో పేదల నుంచి వేల కోట్లు దోపిడీ చేస్తే.. నేడు చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పేరుతో పేద విద్యార్థులకు రూ.10 వేల కోట్లు ఇచ్చారని మంత్రి స్వామి తెలియజేశారు.




# వినియోగదారుల హక్కుల పరిరక్షణ అంశంపై వర్క్‌షాప్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల హక్కుల పరిరక్షణ అంశముపై జరిగిన వర్క్ షాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సి.సి.సి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పిడతల రమేష్ రెడ్డి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల ముఖ్య కార్యదర్శి నిధి ఖరే, జాతీయ వినియోగదారుల కమీషన్ అధ్యక్షుడు జస్టిస్ అమరేశ్వర ప్రతాప్ సాహి, అయిదు రాష్ట్రాల ప్రభుత్వాల ప్రత్యేక కార్యదర్శులు, వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి తదితరులు హాజరైన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పిడతల రమేష్ రెడ్డి వినియోగదారుల హక్కుల పరిరక్షణ కై పలు సూచనలు చేయడం జరిగింది. లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011 కొత్త నిబంధనలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లీగల్ మెట్రాలజీ శాఖ విస్తృత ప్రచారం నిర్వహించాలని, జిల్లా స్థాయి ఆహార భద్రతా కమిటీ లను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కాలేజీలు, యూనివర్సిటీల సేవలను వినియోగదారుల రక్షణ చట్టం 2019 పరిధిలోకి తేవాలని డిమాండ్ చేస్తూ, పూర్తి వివరాలతో కూడిన పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది.

# వన భోజనాలతో వసంతోత్సవం

**సీతారాముల కళ్యాణం సందర్భంగా నర్రమారెళ్లలో ఉత్సాహం**



పామూరు, మేజర్‌న్యూస్:పామూరు మండలంలోని నర్రమారెళ్ల గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న సీతారాముల కళ్యాణ మహెూత్సవాలు శోభాయమానంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారు. వసంతోత్సవ ఉత్సాహంలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమం, ఆటపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నా పెద్దలంతా ఉత్సాహంగా పాల్గొని, పల్లె వాతావరణాన్ని పండుగ మయం చేశారు. గ్రామంలో నిర్వహించిన వనభోజనంలో సాంప్రదాయ వంటకాలు వడ్డించారు. మహిళలు, యువకులు ముందుండి శ్రద్ధగా ఏర్పాట్లు చూసుకున్నారు. భక్తి, సమైక్యత, ఆనందం చిగురించేలా ఈ కార్యక్రమం సాగింది.

# ప్రకృతితోనే జీవవైవిద్యం



ముండ్లమూరు మేజర్‌న్యూస్: ప్రకృతితోనే జీవవైవిద్యం కాపాడుకోవచ్చునని జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు పరిటాల సురేష్ అన్నారు. పెద్ద ఉల్లగల్లు లోగొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ ఆదేశాలతో, గురువు అచ్చం నాయుడు ఆశీస్సులతో పరిటాల సురేష్ మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మానవ మనుగడ కోసం మనం అందరం పాటు పడదాము అని సురేష్ అన్నారు. ప్రకృతి లో జీవ వైవిధ్యం కాపాడుకోవడం కోసం మొక్కలు నాటి సంరక్షించాలి అని అన్నారు. భవిష్యత్ తరాలు సంతోషంగా ఆరోగ్యంగా ఉండటానికి మంచి పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వలెటి పేరయ్య, రమేష్,సాంబ, శ్రీను, జిల్లెళ్ళమూడి శ్రీను, సుబ్బారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అజెండా: ఎమ్మెల్యే కందుల





మార్కాపురం, మేజర్‌న్యూస్: పేద ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని వివిధ వార్డులలో 'తల్లికి వందనం పథకం' లబ్ధిదారులతో ముచ్చట ించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో భాగంగా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం ఇచ్చిందని, రాష్ట్రంలో తల్లులందరు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎందరు పిల్లలు ఉన్న అమ్మబడి పథకం ద్వారా ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తామని చెప్పి కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి పథకం వర్తింపజే శారని అన్నారు. ఇప్పటికీ వైసీపీ నాయ కులు తమ పథకాన్ని కాపీ కొట్టారు అంటు న్నారని పథకాలకు ఆధ్యుడు అన్న డాక్టర్ నందమూరి తారక రామారావుని ఆ పథకాలే రూపురేఖలు మార్చుకొని ఈ రకంగా తయారయ్యాయని ఇప్పటికైనా విమర్శలు మానుకుంటే మంచిదని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మబడి పథకం వర్తిం పజేశారని ఇప్పుడు తల్లికి వందనం పథకం ద్వారా దాదాపు 65 లక్షల మం దికి ఈ పథకం ద్వారా న్యాయం చేస్తున్నా మని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు లుతో విద్యార్థులతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముచ్చటించారు.



## గంగమ్మ తల్లి కొలుపుల్లో ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మాచవరం గ్రామంలో ఆదివారం గంగమ్మ తల్లి ముగింపు కొలుపుల వేడుకలకు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ విచ్చేశారు. టిడిపి నాయకులు పాటి బండ్ల రాము దీనిని పర్యవేక్షించారు. ఈనెల 13, 14,15, మూడు రోజులు పాటు మొలకలపల్లి, పాటిబండ్ల, చుం దూరి కుటుంబీకులు గంగమ్మ తల్లి కొలుపులను నిర్వహిం చారు. 15న ఆదివారం ముగింపు గంగమ్మ తల్లి కొలుపుల్లో ఆయా వర్గీయులు అన్నదాన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మద్దులూరు గ్రామ టిడిపి అధ్యక్షులు నువ్వల మీరయ్య, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మారెళ్ళ శేషయ్య, కొంకా చిన్నారావు, అబ్బూరి శ్రీనివా రావు, ఎం రామకృష్ణారెడ్డి, ఎన్. సుబ్బారెడ్డి, దాసరి రవి, రావిపాటి శ్రీనివాసరావు, ఏ.కుమార్ స్వామి, రావులపల్లి సురేష్ బాబు, బొడ్డు శంకర్ బాబు, మార్పుడి జనార్ధన్, ఎస్ కొండలరావు, గిరి, ఆర్.రవీంద్ర, వంశీ పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో శ్రీవశిష్ట వెలాసిటి విద్యార్థుల ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నీట్...2025 ఫలితాలలో శ్రీవశిష్ఠ వెలాసిటికి చెందిన ఇండ్ల నందిని 542/720 తో పాటుగా 11 మంది నీట్‌లో సీట్లు సాధించారు.అలాగే నిన్న రిలీజ్ అయిన ఐఐటి అడ్వాన్స్ మొదటి రౌండ్ కౌన్సెలింగ్‌లో అక్షయ అనే విద్యార్థినికి ఐఐటీ ఖరగ్ పూర్‌లో సీటు సాధించింది అని శ్రీవశిష్ఠ వెలాసిటి ఐఐటీ నీట్ అకాడమీ డైరెక్టర్ నిమ్మల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యా ర్థులకు అలాగే ఈ విజయానికి కారణమైన అధ్యాపక లను ప్రిన్సిపాల్ యాసిన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్లు నిమ్మల శ్రీకాంత్, కృష్ణప్రియ, అకాడమిక్ డీన్ ఆరికట్ల సత్య, ప్రిన్సిపాల్ యాసిన్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్లా సింహాచలం చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఆదివారం రాష్ట్ర మాజీమంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పల్లా శ్రీనివాసరావు గృహానికి వెళ్లి శ్రీనివాసరావు గారిని పరామర్శించి, సింహాచలం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనందబాబు వెంట పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామికి ఉదయాస్తమ సేవ





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉదయాస్తమాన సేవా మహోత్సవ కార్యక్రమం స్థానిక బాపట్ల సాయిరాం గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉదయాస్తమాన సేవా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామి వారి నేతృత్వంలో కనులు పండుగ గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారికి సుప్రభాత సేవ నందు ఏకాంత సేవ వరకు ఏ విధంగా జరుగునో అదేవిధంగా బాపట్లలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు. అనంతరం కొత్తమాసు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో పంటలు బాగా పండాలని స్వామివారికి ఇలాంటి సేవలు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ చిన్ని రామ సత్యనారాయణ , జిల్లా ప్రెసిడెంట్ తూను గుంట్ల శ్రీనివాసరావు, జిల్లా సెక్రెటరీ సంజీవరావు , ఉప్పాల సుధాకర్ ఉపాధ్యక్షులు, కోళ్లపూడి శివన్నారా యణ ఉపాధ్యక్షులు, పారేపల్లి వెంకట సురేష్, నాళ్లం వేణుగోపాలరావు, తుళ్లూరు రాము, మామిడి రమేష్, కెవిఎస్ ప్రసాద్, శివకుమార్, పొన్నూరు శ్రీనివాసరావు, తుళ్లూరు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తెదేపాలో చేరిన వాడరేవు మాజీ సర్పంచ్ రమణ

చీరాల, మేజర్‌న్యూస్: మండలం వాడరేవు పంచా యతీ మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ వైసీపీని వీడి టీడీపీ చేరారు. పంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్వహించి న సమావేశంలో ఎమ్మెల్యే మాలకొండయ్య సమక్షంలో రమణతో పాటు మాజీ గ్రామ వైస్ ప్రెసిడెంట్ పేర్ల రాజా రావు, మరో 50 కటుంబాల ప్రజలు వైసిపిని వీడి టిడిపి లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే కొండయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు.. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి టీడీపీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీ కి పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్,వాడరేవు తెలుగుదేశం పార్టీ నాయకులు పిక్కి నారాయణ, పురు షోత్తం, మామిడాల రాములు, మామిడాల శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డి సాయిబాబా సత్సంగ కార్యక్రమం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయి కళ్యాణ మండపము నందు శ్రీ కర్లపూడి కృష్ణ (ఆధ్యాత్మిక ఉపన్యాసకులు మరియు మనస్తత్వవేత్త ) నెల్లూరు వారు ఆధ్యాత్మిక జ్ఞానంతో ఆనందంగా జీవించడం ఎలా అనే అంశంపై ప్రసంగించారు. శ్రీ సాయి సచ్చరిత్ర లోని అనేక అంశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం శ్రీ సద్గురు సాయి సేవా సమితి మరియు సాయి బాబా ఆలయ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముక్కు కాశి రెడ్డి, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, బాబా ఆలయ గౌరవ అధ్యక్షులు కుందూరు తిరుపతిరెడ్డి, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పరపు సత్యాలు,బాలు ఓబుల్ రెడ్డి,ముచ్చర్ల ధర్మారావు,విసి రామశాస్త్రి ,టంగుటూరు గోవిందరావు, పెన్నా వెంకటేశ్వర్లు, సింగరాజు మాలకొండేశ్వర రావు ,వాగిచర్ల వెంకటేశ్వర్లు,మండ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఒంటేరు పెద్దన్న, పీ.పుల్లారెడ్డి, శ్రీ సద్గురు సాయి సేవా సమితి మహిళా బృందం పాల్గొన్నారు. సభానంతరం కర్లపూడి కృష్ణ దంపతులను సభ్యులు సన్మానించారు.

## ఆలయ దుకాణాలు వేలం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో గల శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానము తాలూకు ఖాళీ స్థలములో నూతనముగా నిర్మాణం చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్ లో గల 8 షాపులను బహిరంగ వేలం ద్వారా ఈనెల 19న గురువారం నుండి డిపార్ట్మెంట్ అధికారుల పర్యవేక్షణలో వేలంపాటలు జరుగునని ఆసక్తి గలవారు 5000 చెల్లించి పాటలలో పాల్గొనవచ్చునని ఒక సంవత్సరం అద్దె ముందుగా చెల్లించాలి అని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## 17న కనిగిరిలో జాబ్‌మేళా

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం మరియు జననీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఈనెల 17వ తేది మంగళవారం జిసి వైపి ఎన్ (ఎంఎన్ఎం)డిగ్రీ కళాశాల, కనిగిరి యందు 15కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే.రవితేజ యాదవ్ తెలియజేశారు. ఈ జాబ్ మేళా కు క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, టెక్ మహీం ద్రా, ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, మాస్టర్ మైండ్స్, బ్రహ్మ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, ముత్తూట్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, హెటెరో డ్రగ్స్, మెడ్ ప్లస్ ఫార్మసీ, అమర్ రాజా బ్యాటరీస్, టాటా ఎలక్ట్రాని క్స్, స్పైడర్ ఎలక్ట్రిక్, ఎస్బిఐ కార్డ్స్, గూగుల్ పే, మిడ్ వెస్ట్ గ్రానైట్ మొదలగు బహుళ జాతీయ కం పెనీలు పాల్గొంటాయని చెప్పారు. కనిగిరి నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలో 18 సంవత్స రముల నుంచి 30 సంవ త్సరముల మధ్య గల పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకొని ఖాళీ గా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకా శాన్ని సద్వినియోగపర్చు కోవాలని తెలియజే శారు. ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన అభ్య ర్థులకు నెలకు జీతం రూ.12వేలు నుండి రూ.25వేలు వరకు ఇవ్వబడు తుందని తెలియజేశారు.మరిన్ని వివరాలకు ఆర్.బెనర్జీ బాబు 8008822821 సంప్రదించాలన్నారు.

# ఉగ్ర గెలుపు కోసం మొక్కు తీర్చుకున్న యారవ శ్రీనివాస్

## పోలేరమ్మ తల్లికి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్





పామూరు, మేజర్‌న్యూస్: ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలి... ప్రజల పట్ల ఉన్న నా భాధ్యత అదే అంటూ ఎన్నికల ముందే మనసులో పెట్టుకున్న మొక్కుబడిని నెరవేర్చారు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్. ఆయన ఆదివారం కామేపల్లిలోని పోలేరమ్మ తల్లిని దర్శించి టెంకాయలు కొట్టి టీడీపీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన నాయకత్వం దేవునికి అప్పగించానని తల్లిని మద్దతుగా నిలబడాలని ప్రార్థించానని యారవ శ్రీనివాస్ తెలిపారు. తల్లి ఆశీస్సులతో ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ప్రజల ఆశీర్వాదం కూడా అదే అని ఆయన హృదయపూర్వకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై శ్రీనివాస్‌ను అభినందించారు. వేదపారాయణం మధ్యంలో సాగిన పూజా కార్యక్రమంలో పూజారులు అభిషేకాలు, ఆలయారాధనలు, హారతులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు యిర్రి కోటిరెడ్డి, కావేరి రసూల్, రవి, అబ్బూరి శేషయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, నాయబ్ రసూల్, మోసే తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లుచేసి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు దంపతులు, కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ దంపతులు, పలువురు నాయకులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మన్నేపల్లి చిన్ని దశదిన కర్మ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మండల స్థాయి ప్రముఖులు మన్నేపల్లిచిన్ని ఇటీవల అకాల మరణం చెందడంతో ఈనెల 16వ తేది సోమవారం చిన్ని దశదినకర్మ కార్యక్రమం సి.ఎస్.పురంలోని నివాసగృహం నందు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మన్నేపల్లిచిన్ని మండలంలో అన్ని గ్రామాల్లో అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొంది సమస్యలపై వచ్చినవారికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చి పరిష్కరించేవారని అంతేకాకుండా చిన్ని కుటుంబ సభ్యులు సిఎస్‌పురం మేజర్ పంచాయతీ సర్పంచుగాను నారాయణ స్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబరుగా పంచాయతీ అభివృద్ధి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక కృషిచేసినట్లు టిడిపి ఆవిర్భావం నుండి మండలంలో పార్టీ అభివృద్ధికి పనిచేశారని మన్నేపల్లి చిన్ని దశదిన కార్యక్రమం సోమవారం సిఎస్ పురం స్వగృహం నందు జరుగునని మండల ప్రజలకు తెలియజేస్తున్నట్లు చిన్ని కుటుంబసభ్యులు తెలిపారు.

# ఈదురు గాలులకు విరిగిన విద్యుత్ స్తంభం

## వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ లైన్‌మెన్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలో గల ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో గల విద్యుత్ స్తంభం ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభం విరిగింది, పక్కనే ఉన్న చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో స్పార్క్స్ వెలుబడ్డాయి విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ లైన్ మెన్ నాగరాజు విద్యుత్‌ని నిలిపి వేసి, విరిగిన స్తంభం వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ప్రత్యన్యాయ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

# చలివేంద్రాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిద్దాం




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఇదివరకే మనం ప్రారంభించిన చలివేంద్రం ప్రతి సంవత్సరం కొనసాగిస్తూనే ఇంకా అనేక సేవా కార్యక్రమాలు మన 85-86 బ్యాచ్ వాళ్లందరం కలిసి జరిపించాలి అని పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో తెలియజేశారు. ఆదివారం చీమకుర్తిలోని డాక్టర్ బి.జవహర్ ఫంక్షన్ హాలులో 85-86 పూర్వపు విద్యార్థుల రెండవ ఆత్మీయసమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ట్యూషన్ టీచర్స్ గూడా సుబ్రమణ్యం, బండి శ్రీనివాస్, భీరాల శ్రీనివాసరావును గౌరవ ఆధ్యక్షులు మారం వెంకారెడ్డి, గొల్లపూడి వెంకట్రావుని ఘనంగా సన్మానించారు. పూర్వపు విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.

# భైరవకోనలో డకెస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలం లోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం కనిగిరి డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ దంపతులు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గ భర్గులేశ్వర స్వామి, కాలభైరవేశ్వర స్వామి, నగరేశ్వరస్వామి లను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకుల బృందం డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ దంపతులను కుటుంబసభ్యులను దేవస్థానం శేషవస్త్రంతో పులమాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ కుటుంబ సభ్యులు, స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్, ఇఓ వంశీ కృష్ణారెడ్డి, దేవస్థానం సిబ్బంది, అర్చకులు, పలువురు భక్తులు ఉన్నారు.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ వెంకటేశ్వరనాయక్




సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: పోలీసుశాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోయిన సెల్ ఫోన్‌ను భాదితునికి స్థానిక యస్ఐ వెంకటేశ్వరనాయక్ అప్పగించారు. వివరాలకు మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన గోగడి వెంకటనారాయణ మే నెల 15వతేది తన సెల్ ఫోన్ పోగొట్టుకునగా స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ అధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోయిన సెల్ ఫోన్ కనుగుని ఆదివారం భాదితునికి యస్ఐ సెల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీసువ్యవస్థలో సాంకేతికతతో విలువైన సెల్ ఫోన్ కనుగుని అందజేయడం పట్ల ఎస్ఐ వెంకటేశ్వరనాయక్, పోలీసు సిబ్బంది కృషికి పలువురు అభినందనలు తెలిపారు.

# పట్టాభి రామస్వామి ఆలయంలో కృష్ణకిషోర్‌రెడ్డి ప్రత్యేక పూజలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని చట్టిరెడ్డిపల్లె గ్రామంలో శ్రీ పట్టాభి రామస్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగ బాలుర వసతిగృహంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులైన (వికలాంగుల) బాలుర కోసం ప్రత్యేక వసతి గృహం సంతపేట,ఒంగోలులో నిర్వహించబడు తుంది. ఈవసతి గృహంలో ఉచిత భోజనం, వసతి, ప్రతి నెల కాస్మెటిక్స్ సదుపాయము ప్రభుత్వం నిబంధనలు ప్రకారం కల్పించ బడు ను వారి సహాయార్థం ప్రత్యేక సహాయకుడు సౌలభ్యం కూడా కలదు. 2025-26విద్యా సంవత్సరమునకు గాను 1వ తరగతి నుండి 12వ ఆ పై తరగతలు, ప్రత్యేక విద్యా కోర్సుల తరుగతులు చదువుకొనే దివ్యాంగులైన బాలురు అర్హులు శారీరక అంగ వైకల్యము, పాక్షిక అంధత్వము, పాక్షిక వినికిడి లోపము కలిగి ప్రభుత్వ వైద్యశాల నుండి ధృవీకరణ పత్రము పొందిన బాలురు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవలసిందిగా శాఖసహాయ సంచాలకులు జి.అర్చన కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయం 08592-281310ను సంప్రదించాలన్నారు.

# కిరణ్‌కుమార్‌ను కలసిన నాగేంద్రాచారి



పామూరు, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ సంఘం పామూరు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రావుల బాపయ్య చౌదరి మీటింగ్ హాల్లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.కిరణ్ కుమార్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నొస్సం నాగేంద్రచారి మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు.

# ఏపీసీసీ క్రమశిక్షణ చైర్మన్ లింగంశెట్టిని ఘనంగా సన్మానించిన శ్రీపతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ చైర్మన్‌గా నియమింపబడిన మాజీ శాసనసభ సభ్యులు లింగం శెట్టి ఈశ్వరరావుని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఈనెల 25వ తేదీ గుంటూరులో పర్యటిస్తున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీపతి ప్రకాశం ఆ పర్యటన కార్యక్రమం సమయాత్నం చేయడానికి గుంటూరు వెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మస్తాన్ వలి, పార్టీ ప్రధాన కార్యదర్శి బిల్లా సునీల్ గుంటూరు జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మృతులకు ఎమ్మెల్యే ముత్తుముల నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొంగలవీడు రోడ్డులోని ఎస్‌టి కాలనీ వాస్తవ్యులు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ జగన్నాథం చిన్న రంగయ్య(45), నందిని (18)లు మరణించిన విషయం తెలుసుకున్న ముత్తుముల క్రిష్ణ కిషోర్ వారి నివాసం వద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పార్టీ తరుపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వీరితోపాటు పట్టణ అధ్యక్షుడు షేక్ షెహన్షా వలి, 7వ వార్డ్ బిల్లా రమేష్, 11వ వార్డ్ కౌన్సిలర్ లోక్కు రమేష్, 13త్ వార్డ్ ఇంచార్జి వేములపాటి చంటి, మాజీ కౌన్సిలర్ మేడం వెంకటస్వామి, రఫీ, బాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక కవిత సారధి శ్రీశ్రీ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: తెలుగు ఆధునిక అభ్యుదయ సాహిత్యంలో శ్రీశ్రీ సరికొత్త ప్రభంజనాన్ని సృష్టించారని ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలియజేశారు. బాపట్ల జమేదారు పేటలో సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన శ్రీశ్రీ 42వ వర్ధంతి సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. మహాప్రస్థానం, ఖడ్గసృష్టి వంటి కవితా సంపుటాలు నేటికీ తెలుగు కవులలో నూతన స్ఫూర్తిని నింపుతున్నాయన్నారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ శ్రీ శ్రీ కదిలేది కదిలించేది పెను నిద్దుర వదిలించేది పరిపూర్ణ బ్రతుకిచ్చేది కావాలోయ్ నవ కవనానికి అని ఆధునిక కవిత్వానికి సరికొత్త నిర్వచనం ఇచ్చారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ శ్రీశ్రీ తన కవిత్వంలో కార్మిక కర్షక జీవితాల కష్టాలు కన్నీళ్లను ఆవిష్కరించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ శ్రీశ్రీ దాదాపు 280 చిత్రాలకు వేయికి పైగా పాటలు రచించారన్నారు. ఈ సభలో ఏం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, దగ్గు మల్లి శామ్యూల్, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కాళిదాసు తదితరులు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా సెంటర్ నందు వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు.

# ముగిసిన సిపిఎం శిక్షణ తరగతులు




చీరాల, మేజర్‌న్యూస్: ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఏడాది పాలన సుపరిపాలన అని కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రచారం చేయటం ప్రజలని మోసం చేయటమే అని సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి అన్నారు. స్థానిక యుటీఎఫ్ కార్యాలయంలో జరుగుతున్న సీపీఎం జిల్లా నాయకులు శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిసాయి. రెండో రోజు మొదటి క్లాస్ పార్టీ కార్యక్రమం పి.ఆంజనేయులు రెండో క్లాస్ పార్టీ అఖిల భారత మహాసభలు కర్తవ్యాలు అమలు గురించి డి.రమాదేవి బోధించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వాలు గురించి మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం ప్రజలునీ భాష, ప్రాతం పేరుతో విడగొడు తుంది,రాష్ట్రాలు హక్కులు హరిస్తుంది, వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో నూతన మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరం చేయటం అంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలుకి రెడ్ కార్పెట్ పరిచయమే అని విమర్శిం చారు. తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా తల్లికి వందనం నగదును అర్హులైన విద్యార్థులందరికీ నిబంధనలు సడలించి తల్లుల ఖాతాల్లో జమ చేయాలి, అడ్డగోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో రూ.2.5 లక్షలు,పట్టణాల్లో 3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ తల్లికి వందనం వర్తింపజే యాలని,ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికీ,ఈ విద్యా సంవత్స రం ఒకటో తరగతి,ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలి, స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలి, గత ప్రభుత్వం విధించిన షరతులను విమర్శించిన టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు అంతకుమించిన షరతులుపెట్టి నగదును కూడా తగ్గించడం సరికాదన్నారు. రూ.15 వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని ప్రస్తుతం రూ.2 వేలు మినహాయించారన్నారు. అయితే కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి,ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే.ఇంత వరకు ఫీజురియంబర్స్‌మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయం విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్‌మెంట్‌ల ఖాతాలకు చెల్లిం చడం ప్రభుత్వ విద్యను దెబ్బతీసే కుట్ర మాను కోవాలి. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కృష్ణ మోహన్, ఎన్.బాబురావు, సిహెచ్.మణి లాల్, జిల్లా కమిటీ సభ్యులు కొండయ్య, టి.వెం కటేశ్వర్లు, ఏం.ఆంజనేయులు, తిరుమల, పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా నిజాంపట్నం మాజీ సైనికుల అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్ కుమారుడు షేక్ ఇమామ్ జరీనాల వివాహ వేడుకలలో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థలో సర్వేయర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న నిజాంపట్నం అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్ మూడవ కుమారుడు షేక్ ఇమామ్ వివాహ వేడుకలు అంగరంగ వైభోగంగా జరపబడటం ఆ యొక్క వివాహ వేడుకలలో బాపట్ల జిల్లా, పొన్నూరు, తెనాలి అసోసియేషన్ ల మాజీ సైనికుల ప్రతినిధులతో కలిసి పాల్గినటం సంతోషదాయకం అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తెలియజేశారు. నిజాంపట్నంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకలలో రాష్ట్ర కమిటీ న్యాయ సలహా దారులు నారాయణం కమల్ కుమార్, బాపట్ల జిల్లా అధ్యక్షులు నజీర్ అహమ్మద్, ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి, ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, గౌరవాధ్యక్షులు ముహమ్మద్ ఆయుబ్ , పొన్నూరు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మస్తాన్, తెనాలి అసోసియేషన్ అధ్యక్షులు కనపర్తి మహారాజు, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, రేపల్లె డివిజన్ అధ్యక్షులు సుభాని బెగ్, చెరుకుపల్లి అధ్యక్షులు టి సుబ్బారావు, చందోలు అధ్యక్షులు దావూద్, బాపట్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, బాపట్ల జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, బాపట్ల అసోసియేషన్ సలహాదారులు తోట దుర్గారావు, నిజాంపట్నం అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్, సీనియర్ మాజీ సైనికులు రుక్మదర రావు, షేక్ కరిముల్లా, డి వెంకటేశ్వర్లు, రేపల్లె సుబ్రహ్మణ్యం మొదలగు బాపట్ల జిల్లా వ్యాప్త మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు



కనిగిరి, మేజర్‌న్యూస్: రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు .ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ రౌడీ షీటర్లు ,సస్పెక్ట్ షీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు .ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలిగి సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు .నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఎస్.కె ఖాజావలి, కనిగిరి ఎస్ఐటి శ్రీరామ్ ,హెచ్ఎంపాడు ఎస్ఐ కే మాధవరావు తదితరులు ఉన్నారు.



## నాగేశ్వరావుకు నివాళులు తెలిపిన బిజెడబ్ల్యూఏ సభ్యులు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణం లోని సీనియర్ ప్రెస్ ఫోటో గ్రాఫర్ నాగేశ్వరరావు దశ దిన కర్మ సందర్భంగా బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి .ధనరాజు, ఉపాధ్యకులు మేధా శ్రీనివాసరావు, కోశాధికారి కరీం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఉప్పాల శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు సభ్యులు ఆనంద్,సురేష్, షాజు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి,నాగేశ్వర రావు కుమార్తె రామలక్ష్మి కి యూనియన్ తరపున10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

## ఆముదార్లంక, జువ్వలపాలెం రీచ్‌లలో పోలీసుల గస్తీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణానది పరివాహక లంక గ్రామాలైన జువ్వలపాలెం- ఆముదార్లంక పరిసర ప్రాంతాలలోని చల్లపల్లి మండల సరిహద్దులలో ఇసుకను తీసే క్రమంలో సరిహద్దుల వద్ద విభేదాలు రావడంతో ఆదివారం గస్తీని ఏర్పాటు చేసినట్లు కృష్ణాజిల్లా అవినిగడ్డ డిఎస్పి శ్రీవిద్య తెలిపారు.ఈ సందర్భంగా రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య,కొల్లూరు ఎస్ ఐ అమర్తవర్ధన్,మరియు చల్లపల్లి ఎస్ఐలు ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో కృష్ణానది ఇసుక రీచ్ ల వద్ద గట్టి గస్తీలను ఏర్పాటు చేశారు.

## నరవాడ వెంగమాంబ తిరునాళ్లకు ప్రత్యేక బస్సులు

కనిగిరి, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా నరవాడ వెంగమాంబ తిరుణాలకు ఈ నెల 18, 19 తేదీలలో కనిగిరి నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్న ట్లు కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం తెలిపారు. ఈ అవకాశన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని సురక్షితమైన ప్రయాణ ంతో ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించి దైవ దర్శనము చేసుకోగలరని కోరారు.

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్., జాగ్రఫీ



### వర్షం - నదులు

- వర్షం ఏర్పడటానికి ప్రధాన కారణం – జలచక్రం
- నీరు పల్లపు ప్రాంతాలలో ప్రవహిస్తూ నదులుగా ఏర్పడి తిరిగి సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రక్రియ నిరంతరం జరగడాన్నే జలచక్రం అంటారు.
- భాష్పీభవనం : జల వనరుల నుండి నీరు ఆవిరిగా మారడం.
- ద్రవీభవనం : నీటి ఆవిరి తిరిగి నీరుగా మారటం.
- మేఘాలు : గాలి పై భాగంలో వేలాడుతున్న చిన్న చిన్న నీటి బిందువుల సమూహం.
- అవపాతం : గాలిలో తేమ వివిధ రూపాలలో నేలకు చేరటం.
- ఆర్ద్రత : గాలిలోకి చేరిన నీటి ఆవిరి.
- జెట్ స్ట్రీమ్ : ట్రోపో ఆవరణంలో వీచే వేడి రాశుల వలన అల్పపీడనం ఏర్పడుతుంది.
- ఎన్నినో : పసిఫిక్ మహాసముద్రంలో పెరూ తీరంలో అల్పపీడనం ఏర్పడును.
- లానినో : ఎల్నినోకు వ్యతిరేకంగా అధిక పీడనం ఏర్పడుతుంది.
- అభిసరణ : అనగా ఆ ప్రాంతానికి బయట నుండి గాలులు వీస్తాయి.
- అపసరం : అనగా ఆ ప్రాంతం నుండి బయటకు గాలులు వీస్తాయి.
- భూమి ఉపరితలంలో 71% పైగా నీరు ఆవరించి ఉన్నది.
- నది సముద్రానికి దగ్గరైనపుడు ఆ సమయంలో తనతో ఇసుకను, ఒండ్రును తీసుకెళ్ళలేదు. ఇవన్నీ ఆ ప్రాంతంలోనే మేట వేస్తాయి. దీనినే డెల్టా అంటారు. ఉదా. : గోదావరి డెల్టా, కృష్ణాడెల్టా
- బంగాళాఖాతంలో ఏర్పడే తుఫానులు జూన్- డిసెంబరు నెలల మధ్యలో సంభవిస్తాయి.
- కలుషిత నీరు త్రాగటం వలన కలరా, కామెర్లు వంటి అంటురోగాలు వస్తాయి.

**కాలాలు**

1. నైరుతీ ఋతుపవన కాలం : జూన్ – సెప్టెంబరు
2. ఈశాన్య ఋతుపవనకాలం : అక్టోబరు – నవంబరు
3. శీతాకాలం : డిసెంబరు – ఫిబ్రవరి
4. వేసవి కాలం : మార్చి – మే

- పశ్చిమ కనుమలు ఎత్తుగా ఉండడంలో నైరుతి ఋతుపవనాలు రెండుగా విడిపోతాయి.

అవి 1. అరేబియా శాఖ 2) బంగాళాఖాతపు శాఖ.



- ఐటిసి 2 ప్రాంతం కర్కటరేఖ మరియు మకరరేఖల మధ్య కలదు. ఫలితంగా భారతదేశానికి ఋతుపవనాలు వస్తాయి.

**1. జన చక్రం అనగా**

1. ఒకసారి మాత్రమే సంభవిస్తుంది.
2. నిరంతర ప్రక్రియ కాదు.
3. చాలా అరుదుగా సంభవిస్తుంది.
4. ఒక నిరంతర ప్రక్రియ

**2. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : ఈశాన్య ఋతుపవనాల వలన తుఫానులు సంభవిస్తాయి.

కారణం (ఆర్) : బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనాల వలన.

1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**3. గాలిలో తేమ, భూమిపై పడుటను ఈ విధంగా పిలుస్తారు.**

1. ఆర్ద్రత  2. హిమపాతము
3. అవపాతము  4. భాష్పీభవనము

**4. తుఫానులకు సంబంధించి సరియైనది?**

1. కాలానుగుణంగా సంభవించవు
2. కాలానుగుణంగా సంభవిస్తాయి.
3. వరదల సమయంలో భోజనం అతిగా చేయాలి
4. డయేరియా వచ్చినపుడు టీ త్రాగగూడదు.

**5. క్రింది వాటిని జతపరుచుము.**

| | |
|---|---|
| 1. ఆర్ద్రత | ఎ. గాలిలోకి చేరిన నీటి ఆవిరి |
| 2. ద్రవీభవనం | బి. నీటి ఆవిరి తిరిగి నీరుగా మారడం. |
| 3. మేఘాలు | సి. గాలి పై భాగములో వేలాడుతున్న చిన్నచిన్న నీటి బిందువుల సమూహం |
| 4. భాష్పీభవనం | డి. జలవనరుల నుండి నీరు ఆవిరిగా మారడం. |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3 1-బి,2-డి,3-ఎ,4-సి
4. 1-సి,2-డి,3-బి,4-ఎ

**6. వరద మైదానాలు ఇక్కడ ఏర్పడును.**

1. నది చివర ఒడ్డుపైన
2. సముద్రపు అంచున
3. నది మధ్య భాగంలో
4. నది ఒడ్డుకు, నది ప్రధాన కాలువకు మధ్య

**7. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : గోదావరి మరియు కృష్ణా నదుల వలన డెల్టాలు ఏర్పడుతున్నాయి.

కారణం (ఆర్) : నది సముద్రానికి దగ్గరైనపుడు నెమ్మదిగా ప్రవహిస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఏ)కు (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కు (ఆర్) సరైన వివరణ
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**జవాబులు :** 1)4, 2)1, 3)3, 4)2, 5)1, 6)4, 7)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

# SSC, RRB, PSC Police, Bank Exams — REASONING Mising Numbers

(Continued from last week...)

Q. 126, 64, 72, 171, ?, 6109.

Find the missing number ?

A) 748  B) 648
C) 948  D) 848  E) 628

Ans. : (A) 748.

Explanation :

$126 x 0.5+1^3=63+1=64$

$64 x 1+2^3=64+8=72$

$72 x 2+3^3=144+27=171$

$171 x 4+4^3=684+64=748$

$748 x 8+5^3=5984+125=6109$

Q. 8,32,67, 115, 178, ?

A) 255  B) 249  C) 258
D) 261  E) 238

Ans. : 258

Explanation :

$8+(5^2-1)=8+25-1=8+24=32$

$32+(6^2-1)=32+(36-1)=32+35=67$

$67+(7^2-1)=67+(49-1)=67+48=115$

$115 + (8^2-1)$

$= 115+(64-1)=115+63=178$

$178+(9^2-1)=178+(81-1)$

$=178+80=258$

Q. Find the missing number :

218, 270, 333, 409, 500?

A) 722  B) 686  C) 712
D) 608  E) 618

Ans. : (D) 608

Explanation :

218  270  333  409  500  608
52  63  76  91  108
11  13  15  17

Q. 1944, 968, 480, 236, 114, ?.

Find the Missng number ?

A) 53  B) 60
C) 65 D) 70  E) 49

Ans. : (A) 53

Explanation :

1944/2 - 4 = 972-4=968

968/2 - 4 = 484 - 4 = 480

480/2 - 4 = 240-4=236

236/2 - 4 = 118-4 = 114

114/2 - 4 = 57-4

= 53 is missing number.

Q. 6, 25, 102, 411, 1648, ?

A) 2891  B) 3765  C) 6597
D) 5298  E) 4297

ANS. (C)

Explanation :

6x4+1=24+1=25

25x4+2=100+2=102

102x4+3=408+3=411

411x4+4=1644+4=1648.

1648x4+5=6592+5

=6597 is missing number.

Q. 2,10,70, ?, 10010, 170170.

Find the missing number :

A) 140  B) 560
C) 630  D) 420
E) 770

Ans. : (E) 770

Explanation :

2x5=10

10x7=70

70x11=770 is missing number

770x13=10010

10010x17=170170



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.



## శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

### శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీసిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీగిరిజిదేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. గాయకురాలు బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీకుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రపంచానికే దిక్సూచి మోడీ

### మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలను అనుసరిస్తున్న వివిధ దేశాలు

### ప్రజారంజక పాలన సాగిస్తున్న మోడీ శ్రీనివాసులు



దర్శి, మేజర్‌న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకి దిక్సూచిగా మారారని ఆయన అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను పలు దేశాల్లో అమలు చేయడానికి ఆ దేశ ప్రధాని ఉత్సాహం కనబరుస్తున్నారని బిజెపి బి.జె.పి అసెంబ్లీ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు అన్నారు. వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అని అన్నారు. మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలు మన దేశ సేవ సుపరిపాలన, పేదల సంక్షేమ వైపు చరిత్ర పురోగతిని సాధించింది వారి బలమైన నాయకత్వంలో భారతదేశం ప్రతి సవాలను ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిందని, మన సైనికుల పరాక్రమంతో సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయన్నారు. ప్రపంచంలో ఎన్నో అనుచితుల మధ్య భారతదేశం ఒక అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశ రక్షణ ఎగుమతులు 34 రేట్లు పెరిగి 23.622కోట్లకు చేరుకున్నాయని అన్నారు. అదే సమయంలో స్వదేశీ హెలికాప్టర్ ప్రచండ్. మిస్సెల్ సిస్టం ఆకాష్, బ్రహ్మోత్స ఉపయోగించి ఆపరేషన్ సింధూరం మే 7 2025 లో పిఓకే,పాకిస్తాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను, పదకొండు ఎయిర్ బేసిల్ ధ్వంసం చేయబడ్డాయి అని ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఇప్పుడు 81 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాలు లభిస్తున్నాయని. స్వచ్ఛ భారత్ అభియాన్ కింద 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మించడం ద్వారా కోట్లాది మందికి గౌరవం, ఆరోగ్యం లభించిందన్నారు. ముద్ర యోజన ఎస్సీ ఎస్టీ ఓబీసీ పరిశ్రమకవేత్తలకు సాధికారత కల్పించింది ప్రధానమంత్రి స్వనిధి యువజన 68 లక్షలకు మందికి మీది వ్యాపారులకు సాయపడిందని ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నీది ద్వారా 37 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి రూరల్ మండల అధ్యక్షుడు కాకర్ల నాగసాయి, టౌన్ అధ్యక్షుడు వల్లభవరపు అమరేశ్వర రావు, కనితి నాగభూషణాచారి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలులో చంద్రబాబు రికార్డు

### పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న సంక్షేమ పథకాలు - విద్యకు పెద్దపీట వేస్తున్న నారా లోకేష్

### పోలేరమ్మ తల్లికి పూజలు నిర్వహించిన డాక్టర్ లలిత్ సాగర్





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దేశంలోనే సంక్షేమ పథకాలు అమలులో రాష్ట్రం ముందంజలో ఉందని పేద ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. మండలంలోని తూర్పు కంభంపాడులో జరిగిన కొలుపులు కార్యక్రమంలో ఆయన పాల్గొని పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్లు సాగర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు సంక్షేమ సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసి టిడిపి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని డాక్టర్ సాగర్ అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని అధికార పీఠం చేపట్టిన తర్వాత ఇస్తాను సారంగా వ్యవహరించి వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేశారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి పథకం డబ్బులు వేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన జగన్ రెడ్డి తర్వాత ఇంట్లో ఒక్కరికి మాత్రమే అమ్మఒడి డబ్బులు చేశారని గుర్తు చేశారు. పేదల ఉన్నత విద్యావంతులు చేయాలని లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముందుకెళ్తున్నారని అందులో భాగంగా పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి వారికి బాసటగా నిలుస్తున్నారని డాక్టర్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో ఆదివారం విశేషాలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో శోభాయ మానంగా అలంకరించారు. దేవస్థానం ప్రాంగణం అంతా పూలతో అలంకరణ చేశారు. దర్శికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టకోట హరీష్ ప్రతి ఆదివారం వివిధ రకాలపూలతో అలంకరింప చేస్తూ ఉంటారు. ఇటీవల అమ్మవారి తిరుణాల జరిగింది. ఆ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హరీష్ భారీ విరాళాన్ని ఆలయ ఈవోకి అందజేశారు.

## 24న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ప్రకాశం జిల్లా పర్యటనను జయప్రదం చేయండి

### డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్‌ఛార్జి గౌతు సత్యేంద్రబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీన ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయలని ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్చార్జి సత్యేంద్ర బాబు పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి ఈనెల 9వ తేదీ నుండి 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటంలో భాగంగా ఈనెల 24వ తేదీ ఒంగోలు రానున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని షేక్ సైదా, సత్యేంద్ర బాబు కోరారు. 24వ తేదీ నెల్లూరు జిల్లా నుండి మధ్యాహ్నం రెండు గంటలకు ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టీ.నాగలక్ష్మి, రాష్ట్ర కేకేసి అధ్యక్షులు దర్శి



నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ వద్దండి మల్లికార్జున్ రావు, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి, రాష్ట్ర కేకేసి ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా కేకేసి అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసుల్, గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి విరిగినేని వెంకట నరసయ్య, పైనం మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, ఒంగోలు, తర్లుపాడు, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు టి.బుజ్జి షేక్ హుస్సేన్, కొట్టు వరప్రసాద్ బాబు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు దాసర రవి, వీ.రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, గిడియన్, బి.జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.